
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 2 ఫిబ్రవరి 2026

# బండ్లపల్లి కి వై ఎస్ షర్మిలమ్మ రాకను జయప్రదం చేద్దాం

అనంతపురం, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా సింగనమల మండలి బండ్లపల్లి గ్రామానికి ఫిబ్రవరి రెండవ తేదీన ఎపిసిసి చీఫ్ శ్రీ వైయస్ షర్మిలమ్మ గారు 2006 సం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అదేవిధంగా గ్రామాల్లో ఉపాధి లేక వర్షాలులేక పల్లెలను రైతులు పట్నాలకు కూలీలుగా తరలిపోతూన్న విషయంతో పాటు దేశం లోనే అత్యల్ప వర్షాలు పడే అనంతపురం జిల్లా పరిస్థితులను పరిశీలించిన అనంతరం ఆరోజు ఇక్కడున్నటువంటి ఆ పరిస్థితులను చూసి ఏదైతే దేశవ్యాప్తంగా రైతుల వలసలు ఆపడం కోసం2005సం ఆగస్టు 25వ తేదీన ఎంతో ప్రతిష్టాత్మకంగా మన అనంతపురం జిల్లా సింగనమల మండలం బండ్లపల్లి నుంచి ప్రారంభమై దాదాపు 20 సంవత్సరాలు పూర్తి అయిన అనంతరం భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏ విధంగా అయితే కాంగ్రెస్ పార్టీ స్థాపించిన పథకాలను అన్నిటికీ పేర్లు మార్చి ఆ పథకాలను తాను ప్రవేశపెట్టినట్లు ప్రచారాలు చేసుకుంటుందో తదనంతరం నిర్వీర్యం చేయడం జరుగుతోంది అదే కోణంలో ఎంజిఎన్ఆర్ఇజివి పథకాన్ని నిర్వీర్యం చేసి రైతులను రైతు కూలీలను మరోసారి బిచ్చగాళ్లుగా చేయుటకు గతంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కలయికతో90:10 పర్సంటేజ్ తో జరిగే ఈ మాత్మ గాంధీ జాతీయ పథకం ఆర్థిక సంవత్సరంలో కనీసం నూరు రోజులు నైపుణ్యం లేని శారీరక శ్రమను హామీగా రైతులకు ఇచ్చింది గ్రామ వలసలు తగ్గించి ఇది పని ప్రదేశంలో తాగునీరు.నీడ వంటి కనీస వేతనాన్ని అందించే హక్కును రైతుల కోసం తీసుకువచ్చి ప్రతి సంవత్సరం నూరు రోజులు పని కల్పిస్తూ స్త్రీలకు పురుషులతో సమాన వేతనాలు పని ప్రదేశంలో సౌకర్యాలు అన్ని కల్పిస్తూ ఐదు కిలోమీటర్ల పరిధిలో రైతులకు పని కల్పించడం 15 రోజుల్లో వేతనాలు చెల్లిస్తూ ఒకవేళ పని దొరకకపోతే నిరుద్యోగ భృతి పొందేలా కాంగ్రెస్ పార్టీ చేసిన చట్టాన్ని ఉపాధి హామీ చట్టాన్ని

భారతీయ జనతా పార్టీ ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడం కోసం మొదట గాంధీజీ గారి పేరును తొలగించడం పథక యొక్క స్ఫూర్తిని భగ్నం చేసేలాఎదీ–+=ూవీ అని అంటే వికసిద్భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆ జీవికా మిషన్ అని మార్చడమే కాక రాష్ట్రాల మీద భారం వేస్తూ గతంలో90:10 నిష్పత్తిలో కాంగ్రెస్ పార్టీ ఈ చట్టంలో రాష్ట్ర వాటా ఉండేలా. చేసింది. దేశవ్యాప్తంగా వరుసలు ఆపింది రైతులంతా గర్వంగా తల ఎత్తుకొని ఇలా చేసిన ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పేరు మార్చడమే కాకుండా భవిష్యత్తులో ఈ పథకాన్ని తొలగించడం కోసం రాష్ట్ర కేంద్ర భాగస్వామ్యాన్ని 60:40 దీనివల్ల రాష్ట్రాల మీద దీనివల్ల అధిక భారం పడడానికి అవకాశం ఉంది అంతేకాక మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విషయానికొస్తే మరింత భారంగా మారడానికి అవకాశం ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి పథకాన్ని నామరూపాలు లేకుండా



చేయడం కోసం చేస్తున్నటువంటి ఈ కార్యక్రమాన్ని జాతీయ కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి ఖండిస్తూ రాహుల్ గాంధీగారు మహాత్మ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చకుండా గతంలో ఏ విధంగా ఉండేదో అదే విధంగా ఉపాధి హామీ విధానాలు ఉండేలా చేయాలని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తూ చేస్తున్నటువంటి నిరసన కార్యక్రమాలలో భాగంగా ఫిబ్రవరి 2వతేది న కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బండ్లపల్లి గ్రామానికిూాజజ చీఫ్ శ్రీమతి షర్మిలమ్మ గారు వస్తున్నారు కాబట్టి అక్కడ జరిగే కార్యక్రమాలకుజిల్లా ప్రజలు రైతులు కార్మిక కర్షకులు

పార్టీలకతీతంగా ప్రజాసంఘాలకతీతంగా అందరూ పాల్గొనాలని అదేవిధంగా రైతులు అధికంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శంకర్. అనంతపురం జిల్లా ఇంచార్జ్ శ్రీ కోటా సత్యం మరియు రాష్ట్ర మైనార్టీ సెల్ చైర్మన్ శ్రీ శాలిదాదా గాంధీ మరియురాష్ట్ర జిల్లా ముఖ్య నాయకులు ఫిరోజ్ ఖాన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ పీసీసీ సెక్రెటరీ కాపు గాజుల వాసు. నవాబ్ జాకీర్ హుస్సేన్. కళ్యాణ్ దుర్గం ఇన్చార్జి రాంభూపాల్ రెడ్డి. జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వై ఆర్ కృష్ణ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు హరి తుంపర్తి పరమేష్ నవాజ్ ఖిస్తిఉల్ బియాబాని ఖాద్రి గారు అనంతపురం జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు శర్మాస్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు షఫీ నాయకులు నర్సింహారెడ్డి ఉపాధ్యక్షుడు తదితర నాయకులు పాల్గొని బండ్లపల్లిలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు

## పుట్టపర్తిలో జిల్లాలో 435 మంది జర్నలిస్టులకు తొలి విడతగా అక్రిడిటేషన్ల జారీకి ఆమోదం



పుట్టపర్తి, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

శ్రీ సత్య సాయి జిల్లాలో అర్హులైన 435 మంది జర్నలిస్టులకు తొలి విడతలో అక్రిడిటేషన్లు మంజూరు చేస్తూ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం తెలిపిందని డిఎంఎసి చైర్మన్, జిల్లా కలెక్టర్ ఏ .శ్యాం ప్రసాద్ తెలిపారు.

శనివారం సాయంత్రం కలెక్టరేట్ లో ని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ ఏ.శ్యాం ప్రసాద్ అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ జీవో నం 84 నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.మొదటి సమావేశంలో 435 కి కమిటీ ఆమోదం తెలిపిందనన్నారు. ఇంకనూ అర్హత ఉన్న పాత్రికేయులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికి మరియు వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి తదుపరి రెండవ సమావేశం లో అక్రిడిటేషన్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ప్రస్తుతం 2026 - 27 సంవత్సరానికి మంజూరు కాబడిన సదరు దరఖాస్తులను ఇంచార్జ్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య నేతృత్వంలో కమిటీ సభ్యులు డి యం ఎ సి సభ్యులు సమన్వయ సహకారాలతో అక్రిడేషన్ మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో 524 మంది జర్నలిస్టులు రిజిస్ట్రేషన్ చేసుకోగా ఇందులో 495 మంది దరఖాస్తులు సమర్పించడం జరిగిందని సమాచార శాఖ అధికారుల ద్వారా తెలియ వచ్చిందన్నారు. ఇంకా మిగిలిన వారు కూడా దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. త్వరలోనే ఆమోదం తెలిపిన అప్లికేషన్లు మంజూరు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ముఖ్యంగా పాత్రికేయులు సమాజానికి ప్రభుత్వానికి వారిదిగా ఉంటూ

ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరువుగా తీసుకెళ్లే విధంగా సమాచార శాఖతో పాటు పాత్రికేయులు కృషి చేయాలన్నారు. వివిధ జర్నలిస్టుల సంఘాల ఆధ్వర్యంలో జర్నలిస్టులకు పుట్టపర్తిలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం మరియు జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్యల పరిష్కారం కొరకు తన పరిధిలో ఉన్నంతగా సహకారం అందిస్తామన్నారు. తన పరిధిలో ఉన్న మేరకు పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలో జనవరి 2 నుంచి 9వరకు రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఎంతో పారదర్శకంగా ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేస్తున్నామని, విద్య, ఆరోగ్యం ఉపాధి కల్పన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించామని అలాగే జిల్లా అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా ప్రజలు పాత్రికేయులు భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాత్రికేయ రంగం ద్వారా సమాజానికి విలువైన సేవలు అందించాలని సూచించారు.

ఈ సమావేశంలో సమాచార శాఖ ఏఈఐఈ రామాంజనేయులు, ఏపీ ఆర్వో ఫకృద్దీన్ , జిల్లా అక్రిడిడేషన్ కమిటీ సభ్యులు సీనియర్ పాత్రికేయులు

శ్రీ పుల్లయ్య, సంతోష్ రెడ్డి, కెవి సుబ్బయ్య శ్రీనివాసులు, శ్రీ శంకరప్ప, శివకుమార్ ,గోవర్ధన్ రెడ్డి సాయి కుమార్ శివరామకృష్ణ వెంకటరమణ ,శివప్ప, తదితరులు పాల్గొన్నారు.

## సంత్ గురు రవిదాస్ 649వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

అనంతపురం, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

అనంతపురం పట్టణంలోని పెన్షనర్స్ హోం నందు ఈ రోజు ఫిబ్రవరి 1, 2026 (మాఘ పౌర్ణమి, ఆదివారం) సందర్భంగా సంత్ గురు రవిదాస్ మహారాజ్ 649వ జయంతి వేడుకలు బహుజన సమాజ్ పార్టీ (బీస్ప) అనంతపురం నాయకులు, అడ్వకేట్ పీ.స్ హరి ప్రసాద్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా

ఎస్. కే.యూనివర్సిటీ రిజిస్ట్రార్ నాగభూషణం,ఆర్ట్స్ కళాశాల హిందీ లెక్చరర్ శశాంక్ మౌళి, బి. ఎస్. పి.జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు,కాంగ్రెస్ నాయకులు మసాలా రవి కిషోర్,రిటైర్డ్ లెక్చరర్ నారాయణ స్వామి,బాంసెఫ్ నాయకులు ఆదినారాయణ, నరసింహమూర్తి,అనంతపురం రూరల్ జెడ్పిటిసి చంద్ర, జెడ్పిటిసి నాగరాజు,దుర్గం సర్పంచి రామాంజినేయులు,అనంతపురం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యల్లన్న పాల్గొన్నారు. ముందుగా గురు రవిదాస్ జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురు గ్రంథ సాహిబ్ లోని శబ్దాలు, భజనలు, కీర్తనలు ఆలపించారు.

ఈ సందర్భంగా హిందీ లెక్చరర్ శశాంక్ మౌళి మాట్లాడుతూ, గురు రవిదాస్ జీ 13వ శతాబ్దంలోనే కుల వివక్షకు వ్యతిరేకంగా, సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానీయుడని తెలిపారు. "మన్ చంగా తో కఠౌతీ మే గంగా" అనే బోధతో మనస్సు శుద్ధిగా ఉంటే దైవం ఎక్కడైనా ఉంటుందని గురు జీ చెప్పారన్నారు. బేగంపురా లాంటి భయరహిత, సమానత్వ సమాజమే గురు రవిదాస్ కల అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బియస్పాపీ నాయకులు అడ్వకేట్ పిఎస్ హరి ప్రసాద్



మాట్లాడుతూ,

"గురు రవిదాస్ జీ జయంతి కేవలం ఆచారం కాదు, కుల వివక్ష నిర్మూలనకు సంకల్పం. ఆయన బోధనలు సామాజిక న్యాయం, ఐక్యతకు మార్గదర్శకం. అనంతపురం జిల్లాలో గురు రవిదాస్ ఆశయాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్తాం" అని అన్నారు. యువత, మహిళలు, ప్రజలందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. జై గురు రవిదాస్! జై భీమ్! అంటూ ప్రసంగాన్ని ముగించారు. ఈ సందర్భంగా కుల వివక్షకు వ్యతిరేకంగా, సమానత్వం, ఐక్యత కోసం ప్రతిజ్ఞ చేయాలని నాయకులు. పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు:టిడిపి తిప్పన్న, శశికళ, అనిల్, తిరుమలయ్య, మల్లికార్జున, శింగనమల బియస్పాపీ అనిల్, నాగమ్మ, శంకర్, మండల రమేష్, రాజా రమేష్, గవ్వల ఓబులేసు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్ తోనే దేశాఅభివృద్ధి బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి బోయ గోపాల్

కూడేరు, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్--2026 అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేదిగా ఉందని బీజేపీ కిసాన్ మచ్చ జిల్లా కార్యదర్శి బోయ గోపాల్ పేర్కొన్నారు. ఆదివారం బడ్జెట్పై స్పందించిన ఆయన ఈ బడ్జెట్ వికసిత భారత్ నిర్మాణానికి మార్గనిర్ధేశం చేస్తుందని అభిప్రాయపడ్డారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళల అభివృద్ధి, పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. ఈ ఏడాది బడ్జెట్లో మొత్తం ఖర్చు సుమారు 53.47 లక్షల కోట్లుగా నిర్ణయించడం చారిత్రాత్మకం అన్నారు. ఈ బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల అవసరాలు, రాష్ట్రాల అభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించబడిందని అభిప్రాయపడ్డారు. వేతన జీవులకు కొత్త పన్ను విధానంలో పన్ను రహిత పరిమితిని రూ. 12 లక్షల నుంచి రూ. 12.75 లక్షలకు పెంచడానికి మధ్యతరగతికి గొప్ప వరంగా డాక్టర్ ఏలూరి పేర్కొన్నారు.. అలాగే మౌలిక సదుపాయాలకు రూ.12.2 లక్షల కోట్లు కేటాయించడాన్ని ఆయన ప్రశంసించారు. విద్యారంగంలో మౌలిక సదుపాయాల విస్తరణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా యువతకు భవిష్యత్ అవకాశాలు పెరుగుతాయని అన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రైతుల ఆదాయం పెంచేలా, సాగునీటి వసతులు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం స్వయం ఉపాధి,



స్టార్టప్లు, ఆర్థిక భద్రతకు తోడ్పడే పథకాలకు బడ్జెట్లో ప్రత్యేక స్థానం కల్పించడాన్ని ఆయన స్వాగతించారు. పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు ఆకర్షించేందుకు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి భారీ కేటాయింపులు చేయడం వల్ల దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని డాక్టర్ ఏలూరి తెలిపారు. ఐటి రంగం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, డేటా సెంటర్లు, సెమీకండక్టర్ తయారీ వంటి రంగాలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా భారత్ను టెక్నాలజీ హబ్గా తీర్చిదిద్దే దిశగా బడ్జెట్ ముందుకెళ్లిందన్నారు

## మహిళా, యువత సాధికారిత సాధించేలా బడ్జెట్ ఉంది రాష్ట్రానికి తగిన ప్రాధాన్యం ఇచ్చారన్న ఎమ్మెల్యే

అనంతపురం, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

అనంతపురం కూటమి యం. యల్. ఏ. దగ్గుపాటిపత్రిక ముంకంగా తెలుపుతూ మహిళలు, యువత సాధికారిత సాధించే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. గతం కంటే భిన్నంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా ఉందన్నారు. కేంద్ర బడ్జెట్తో ఏపీకి కొత్త అవకాశాలు వచ్చే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. మహిళలు, రైతులు, యువతను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ ప్రవేశ పెట్టారన్నారు. రాష్ట్రం అమలు చేస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి ఈ బడ్జెట్ మరింత సహకరించేలా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేసిందన్నారు. వీటిని మరింత బలోపేతం చేసుకునే విధంగా చిన్న, మధ్య తరహా పెట్టుబడుదారులను ఆకర్షించేందుకు ఇది దోహదపడుతుందన్నారు. రెన్యువబుల్ ఎనర్జీ, వన్ గ్రిడ్ నేషన్, హైస్పీడ్ కారిడార్లు, భార ఖనిజాలు వెలికి తీసి క్రిటికల్ ఎలక్ట్రానిక్స్ తయారీ వంటి వాటిని ప్రోత్సహించే



విధంగా ఉందన్నారు. పట్టణాభివృద్ధికి రూ.432.09కోట్లు కేటాయించడం, ప్రకృతి వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ రూ.155.32కోట్లు కేటాయించడం హర్షించదగ్గర పరిణామమన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్ కు కీలకంగా ఉన్న అమరావతి, పోలవరం నిర్మాణానికి నిధుల కేటాయింపును స్వాగతించారు. అయితే ఈ రెండు ప్రాజెక్టులకు మరింత నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ బడ్జెట్ ను పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి.. అనంతపురం నగరాభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై ప్రణాళికలు సిద్ధం చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## వైసీపీ కన్వీనర్ పూల ప్రసాద్ కుటుంబానికి సాంబశివారెడ్డి చేయూత ఇద్దరు పిల్లల భవిష్యత్తు దృష్ట్యా లక్ష ఫిక్స్డ్ డిపాజిట్

శింగనమల, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

శింగణమల వైసీపీ మండల కన్వీనర్ పూల ప్రసాద్ అకాల మరణంతో పార్టీ శ్రేణులు దిగ్భ్రాంతికి గురయ్యాయి. ఈ విషాద సమయంలో పూల ప్రసాద్ కుటుంబానికి వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఆర్థికంగా అండగా నిలిచారు.

శింగణమల గ్రామానికి వెళ్లిన సాంబశివారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. పూల ప్రసాద్ ఇద్దరు కుమారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఒక్కొక్కరి పేరు మీద రూ.50 వేల చొప్పున మొత్తం లక్ష రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్ చేయించి బాండ్లను ఆయన భార్యకు అందజేశారు. చిన్ననాటి స్నేహబంధాన్ని గుర్తు చేసుకున్న సాంబశివారెడ్డి, కలిసి చదువుకున్న రోజుల జ్ఞాపకాలు మనసును కలచివేశాయని తెలిపారు. కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉ



ంటానని, పిల్లల భవిష్యత్తుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని సాంబశివారెడ్డి భరోసా కల్పించారు.

రాజకీయాల్లో తనదైన శైలితో ప్రజల నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆలూరు సాంబశివారెడ్డి, చిన్ననాటి స్నేహితుడు పూల ప్రసాద్ కుటుంబానికి సహాయం అందించి తన మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు.

## శ్రీ వాసవి మాత ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం



యాడికి, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మాఘశుద్ధ పౌర్ణమి సందర్భంగా ప్రతి పౌర్ణమిలాగానే శ్రీరమ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వ్రతాన్ని ఇరవై ఒక్క దంపతుల చేతులమీదుగా వైభవోపేతంగా జరిపారు. వేకువ జాముననే ఆలయ ప్రాంగణాన్ని అరటిపట్టలు, మామిడి ఆకులతో సుందరంగా అలంకరించారు. అనంతరం స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, ఐదు రకాల కథలతో కూడిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణమంతా భక్తి భావంతో మారుమోగింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ మాఘశుద్ధ పౌర్ణమి వ్రత కార్యక్రమాన్ని యాడికి ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించారు

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో పి పార్వతమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. పార్వతమ్మ కుటుంబ సభ్యులు పాల్గొని ఆశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి మరియు ఆశ్రమంలోని వృద్ధులు వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి చిన్న కృష్ణారెడ్డి, పి శంకరయ్య, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు

## ఆసుపత్రిలోకి వెళ్లి పెన్షన్ పంపిణీ చేసిన సచివాలయ సిబ్బంది



యాడికి, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

యాడికి మండలము కోన ఉప్పలపాడు గ్రామానికి చెందిన సుద్దమల్ల శ్రీనివాసులు అనారోగ్య కారణంగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఈ నెల పెన్షన్ స్వయంగా తీసుకునే పరిస్థితి లేకపోయింది.

ఈ విషయం తెలుసుకున్న కోన ఉప్పలపాడు గ్రామ సచివాలయం నందు జూనియర్ లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ్ కుమార్ మానవతా దృక్పథంతో స్పందించారు. ఆయన స్వయంగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి శ్రీనివాసులకు పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేశారు. ఈ చర్యపై గ్రామస్తులు మరియు బాధితుని కుటుంబ సభ్యులు విజయ్ కుమార్‌ను అభినందించారు. ప్రభుత్వ సేవలు అర్హులకు సకాలంలో అందేలా సచివాలయ సిబ్బంది చూపుతున్న చొరవ ప్రశంసనీయమని వారు తెలిపారు.

## శ్రీ భైరవ లింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



యాడికి, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని కొండపైన వెలసిన శ్రీ విజయాంబికా భైరవ లింగేశ్వర స్వామి ఆలయంలో మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అమ్మవార్లకు ఉదయం నుంచే విశేష పూజాది కార్యక్రమాలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజాది కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు




## వైభవంగా చెన్నమయ్య స్వామి కళ్యాణోత్సవం



యాడికి, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని రామన్న గుడిసెలు సమీపంలో ఎర్రమల కొండల మధ్య విరాజిల్లుతున్న చెన్నమయ్య కోన వద్ద గల శ్రీదేవి భూదేవి సమేత చెన్నమయ్య స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాఘమాసం పౌర్ణమి సందర్భంగా జరుగుతున్న ఈ కళ్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు దాసరి రామానాయుడు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాడికి శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు హరికృష్ణ శర్మ ముఖ్య అతిథిగా హాజరై, శ్రీదేవి భూదేవి సమేత చెన్నమయ్య స్వామి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. చెన్నమయ్య స్వామి తిరుణాల సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. స్వామివారి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా వీక్షించి భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. పుట్ట రూపంలో వెలసిన చెన్నమయ్య స్వామికి భక్తులు టెంకాయలు సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు

## పల్లకి సేవలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి





ఆత్మకూరు, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం పంపునూరు గ్రామంలో వెలసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆదివారం రోజున ఆలయ కమిటీ విశేష పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. మాఘ పౌర్ణమిని పుర-స్కరించుకుని ఆలయ అర్చకులు భక్తిశ్రద్ధలతో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం పంచామృత అభిషేకం, బంగారు కవచ అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మహామంగళహారతి, పల్లకి సేవ మరియు కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హోమము" నిర్వహించడమైనది. ఈ పూజా కార్యక్రమాల యందు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. బాబు, ఆలయ కమిటీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఆనంద్ పాలక మండలి సభ్యులు తెలియజేశారు

## జిల్లాలో నో హెల్మెట్ -- నో పెట్రోల్ అమలు ప్రారంభం



అనంతపురం, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ... హెల్మెట్ ధరించిన వాహన చోదకులను సత్కరించిన పోలీసు అధికారులు, పెట్రోలు బంకు యజమానులు

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు...జిల్లాలో రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో "నో హెల్మెట్ -- నో పెట్రోల్" నిబంధనను అమలు చేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి పెట్రోల్ వేయించుకునే ద్విచక్ర వాహన చోదకులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఎం.జి. పెట్రోల్ బంక్ వద్ద హెల్మెట్ ధరించి వచ్చిన ద్విచక్ర వాహనదారులకు సిల్వర్ కాయిన్లు, రోజా పూలు అందజేసి శాలువాలతో సత్కరించారు. త్రీ టౌన్ మరియు ఫోర్త్ టౌన్ సి.ఐ లు రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ లు మరియు పెట్రోల్ బంకు యజమాని, సిబ్బంది హెల్మెట్ ధరించిన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమం ద్వారా హెల్మెట్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజల్లో సానుకూల స్పందన నెలకొంది. పోలీసు అధికారులు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు

## అంబటి రాంబాబుపై టీడీపీ వర్గాలు హత్యయత్నానికి పాల్పడడాన్ని ఖండిస్తూ నిరసన కార్యక్రమం



అనంతపురం, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మాజీ మంత్రి వర్యులు శ్రీ అంబటి రాంబాబు గారిపై టీడీపీ వర్గాలు హత్యయత్నానికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తూ స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న డా౹౹ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు, ప్రజా ప్రతినిధి అనే ఆలోచన లేకుండా వారి ఇంటిపై, కార్యాలయం పై టిడిపి వర్గీయులు ఏకధాటిగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. భారత రాజ్యాంగబద్ధంగా పాలన సాగించాల్సిన కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుపరుస-్తున్నారని, అక్రమ కేసులు, బెదిరింపులు చేయిస్తూ ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేస్తూ, డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని, ఈ ధోరణి మానుకుని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి పైన దృష్టి పెట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు శ్రీ సాకే చంద్ర గారు మరియు ఇతర నాయకులు, పార్టీ సీనియర్ నాయలు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## అత్యంత ఘనంగా సింగనమల నియోజకవర్గం కాపునాడు అధ్యక్షుడు తోట ఓబులేసు ప్రమాణ స్వీకార మహోత్సవం



శింగనమల, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా,సింగనమల నియోజకవర్గం కాపునాడు కమిటీ నియోజకవర్గ అధ్యక్షులను మరియు మండల అధ్యక్షులను రాయలసీమ జోన్ 5 కమిటీ అధ్యక్షులు పూల పాండురంగయ్య అనంతపురం జిల్లా అధ్యక్షులు రాపా ధనుంజయ గార్ల ఆధ్వర్యంలో నియమించడం జరిగింది.

సింగనమల నియోజకవర్గం కాపునాడు అధ్యక్షులుగా తోట ఓబులేసు నియమించడం జరిగింది. అలాగే వీరందరీ సమక్షంలో నియోజకవర్గ మండల అధ్యక్షులును గార్లదిన్నె మండల అధ్యక్షులుగా కావేటి గణేష్ ఎల్లనూరు మండల అధ్యక్షులుగా డిష్ రామ్మోహన్ పుట్లూరు మండల అధ్యక్షులుగా రవి సుధాకర్ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మవరం మహేష్ రాయల్ , పద్మరాజు,శ్రీరాములు, మురళి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథులుగా సింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా కాపు నాయకులు చంద్రమోహన్ రామాంజనేయులు పూల గోవిందరాజులు ,శంకర్ నారాయణ సత్యనారాయణ , విజయభాస్కర్, వెంకటనారాయణ , ధనుంజయ , ప్రవీణ్ కుమార్ హరీష్ కుమార్ ఓబులపతి, గణేష్, జయరాం, రామ్మోహన్, హరికృష్ణ , పురుషోత్తం జై చంద్ర , వెంకటరమణ రవి సుధాకర్ ,గురు-స్వామి సూర్య ప్రకాష్ , రాము నాగార్జున, లోకేష్ నాగ శేషమ్మ , ప్రసన్న సురేష్ శ్రీనివాసులు రవిశంకర్ కిరణ్ కుమార్ అనిత వినయ్ , శ్రీరాములు , శేఖర్ , మరియు సింగనమల కాపు కులస్తులు తదితరులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## మాఘ మాస సందర్భంగా సనప శ్రీ వసుకేరప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు



ఆత్మకూరు, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం సనప గ్రామంలో ఆదివారం రోజున మాఘ మాసంపౌర్ణమి ని పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ ఓసికేరప్ప స్వామి ఆదివారం రోజు పూజ లు నిర్వహించారు. స్వామివారి దర్శనం నిమిత్తం వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ప్రాంగణం నందు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి సన్నిధిలో

నీళ్లపాల కీర్తిశేష లుపెద్ద నాగన్న, కీర్తిశేషులు చిన్న నాగన్న,కీర్తి,శేషులు నీళ్లు పాల నారమ్మ చిన్నా నాగన్న భార్య లక్ష్మమ్మ , మనవడు ,మనవరాలు వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తా ఉన్నారు.

## మా పొలం లో అక్రమంగా స్వాధీనం చేసుకొన్నా వారిపైన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలి --మునెంద్ర



అనంతపురం, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

సింగనమాల నియోజకవర్గం మునెంద్ర వా/శీ మల్లయ్య వయస్సు సుమారు

అనంతపురం నివాసిని. మా స్వంత భూమి దాదాపు నాలుగు ఎకరాలు

ఉంది. సర్వే నంబర్ 334 నంబర్ 9 లోని 18 గుంటల భూమి. మా తాత ముత్తాతల కాలం నుండి మా కుటుంబం అరువై ఏనిమిది సంవత్సరాల నుండి అధీనంలో ఉంది. తాజా విషయము ఏమనగా సంబంధిత అధికారులు కొందరు మా భూమిని ఆక్రమించుటకు ప్రయత్నం చేస్తున్నారు.

ఈ విషయమై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. తేదీ 31-1-2024 న రోజున సాయంత్రం 5 గంటల సమయంలో మా భూమిలోకి బలవంతంగా వచ్చి భూమిని చదును చేయుటకు ప్రయత్నం చేశారు. అడ్డుకున్నప్పుడు మాతో దురుసుగా

ప్రవర్తించి, బెదిరింపులకు దిగారు. దీనివల్ల మా కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురై జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కావున ఈ విషయమైతక్షణమే స్పందించి సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుచున్నాను.

## శ్రీ కొండమీదరాయుడు వెంకటరమణ స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో శ్రీ కొండమీదరాయుడు వెంకటరమణ స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. స్వామివారికి కానుకలు సమర్పించి, పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ పాల్గొని, స్వామివారి జాతర జరపడం చాలా సంతోష-మన్నారు. సకాలంలో వర్షాలు కురిసి, పంటలు పుష్కలంగా పండి, ప్రజలు, రైతులు ఆనందంగా వుండాలని స్వామివారి ని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరస నాయుడు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి రామలింగారెడ్డి గసీనియర్ నాయకులు జిసి బాబు తదితరులు పాల్గొన్నారు.

## 'గుణాత్మక ' పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ



పుట్టపర్తి, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)

ఫిబ్రవరి నెల 2 నుంచి " 9 వరకు అన్ని జిల్లాలతో పట్టధారు పాసు పుస్తకాల పంపిని జరుగుతుందని తప్పులు లేకుండా ,ఞ= కోడ్ సరిగ్గా ఉండేటట్లు జాగ్రతలు చూచుకొని పట్టాదారు పాసు పుస్త కాలు జారీ చేసేందుకు తగు ఏర్పాట్లు చేసు చేసుకోవల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఇంతకుముందు మార్చి, ఏప్రిల్ నెలలో పంపిని చేయవలసిన పాసుపుస్తకాల కుసంబంధించి పట్టాదారు వివరాలు, పొలం విస్తీర్ణం వివరాలను క్షేత్రస్థాయి లో పరిశీలించి మార్పులు చేయవలసినచో ముందే ఫిబ్రవరి నెలలోనే ఏర్పాట్లు చేసుకుని సరి చేసుకోని పాసుపుస్తకాల పంపిణీకి సిద్ధాం కవల్సిండింగాల అదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంతో జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ ,ఆర్డీఓ లు పాల్గొన్నారు

AP 4PG 2 - 2- 2026 MONDAYqxp_Layout 1 02-02-2026 06:52 AM Page 3



## గ్రామస్థాయి కమిటీ నిర్మాణం (డిజిటల్లైజేషన్) సంబంధించి శిక్షణ కార్యక్రమం



మడకశిర, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)
02-02-2026 సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హిందూపురం నందు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ (యాక్టివిటీ) శ్రీ వజ్ర భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు మరియు మండల అధ్యక్షులు, మండల పరిశీలకులు, పంచాయతీ పరిశీలకులకు గ్రామస్థాయి కమిటీ నిర్మాణం (డిజిటల్లైజేషన్) సంబంధించి శిక్షణ కార్యక్రమం మరియు విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ పరిశీలకులు శ్రీ రమేష్ రెడ్డి గారు, జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఉషశ్రీ చరణ్ గారు, శ్రీ చల్ల మధుసూదన్ రెడ్డి గారు, శ్రీ జీను మహేష్ కుమార్ గారు, నియోజకవర్గ పరిశీలకులు శ్రీ రఘునాథ్ రెడ్డి గారు, నియోజకవర్గం సమన్వయకర్త శ్రీ యస్ ఎల్ ఈరలక్కప్ప గారు హాజరవుతున్నారు. కావున పైన పేర్కొన్న నాయకులు తప్పకుండ శిక్షణ కార్యక్రమానికి హాజరు అయ్యి జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము.

## ఆదోని జిల్లా సాధనకు 78వ రోజు రిలే నిరాహార దీక్ష

ఆదోని, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)
బీసీ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు -- ప్రభుత్వం వెంటనే ఆదోని జిల్లా ప్రకటించాలి బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు డిమాండ్ ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఆదోనిలో కొనసాగుతున్న జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 78వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు ఆదోని డివిజన్ బీసీ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, బీసీ నాయకులు దీక్షలో కూర్చున్నారు.

ఈ కార్యక్రమం బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదోని రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆదోని, ఆలూరు, మంత్రాలయం, పత్తికొండ, ఎమ్మిగనూరు నియోజకవర్గాలు పూర్తిగా వెనుకబడిన ప్రాంతాలని తెలిపారు. ఈ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ఆదోని కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయడం అత్యవసరమని స్పష్టం చేశారు.

ప్రస్తుత ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం 26 జిల్లాలను 32 జిల్లాలుగా విస్తరిస్తామని నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ, అందులో ఆదోని జిల్లాను ప్రకటించకపోవడం బాధాకరమని అన్నారు.



ఇప్పటివరకు కేవలం రెండు జిల్లాలనే ప్రకటించారని, ఆదోని వంటి వెనుకబడిన పశ్చిమ ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు.

78 రోజులుగా శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టమైన హామీ గానీ, ప్రకటన గానీ రాకపోవడం శోచనీయమని దస్తగిరి నాయుడు అన్నారు. రెండుసార్లు విజయవాడ వెళ్లి మంత్రులను కలిసినప్పటికీ, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మంత్రి టీ.జీ. భరత్ ని, ఎంపీ బస్సు నాగరాజు ని కలిసినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి ఆదోని జిల్లాను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిచో జిల్లా ప్రకటించే వరకు ఉద్యమాలు మరింత ఉధృతంగా కొనసాగుతాయని హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వ నాయకులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

ఈ దీక్షలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు, ఆదోని తాలూకా అధ్యక్షులు మరియాని చెన్నబసప్ప, ఆదోని డివిజన్ ఉపాధ్యక్షులు దేవిశెట్టి ప్రకాష్, కత్తి హనుమంతరావు, డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ (రిటైర్డ్ ఎమ్మార్వో) పి. షేక్ షావలి, తాలూకా గౌరవ సలహాదారులు ఎం. వీరభద్ర, లీగల్ అడ్వైజర్ జి. నల్లారెడ్డి, పట్టణ గౌరవ సలహాదారులు, విశ్రాంత బ్యాంకు ఉద్యోగి సరోదే హరీష్, పట్టణ జాయింట్ సెక్రటరీ ఆర్. రామకృష్ణ, కత్తి ప్రసాద్, గాజుల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## మడివాల మాచయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

ఆదోని, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)
మరాఠీ వాడి వీధిలో మడివాల మాచయ్య జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు హాజరై మడివాల మాచయ్య మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో నమస్కరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ ఆదోని పట్టణ అధ్యక్షుడు మీ దేవా, రాష్ట్ర రజకుల కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి మాట్లాడుతూ...

మడివాల మాచయ్య మహా యోగి, గొప్ప బసవేశ్వర భక్తుడు అని కొనియాడారు. ఆయన కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఇబ్రహీంపల్లి ప్రాంతంలో జన్మించారని తెలిపారు. మడివాల మాచయ్య దైవ ప్రవచనాల ద్వారా ప్రజలను సన్మార్గంలో నడిపిస్తూ, దైవారాధనలో నిత్యం లీనమై శివ ధ్యానం చేస్తూ మడివాల (రజక) కులస్తులందరినీ నీతి, నైతిక విలువలతో జీవించేందుకు ప్రేరేపించిన మహానుభావుడని అన్నారు.

అలాంటి మహా భక్తుడు, రజకుల ఆరాధ్య దైవమైన మడివాల మాచయ్య జయంతిని ఘనంగా జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ వైఎ-



స్సార్సీపీ వైస్ ప్రెసిడెంట్ ఉప్పర నారాయణ, ప్రధాన కార్యదర్శి మల్లెల తాయన్న, టౌన్ కార్యదర్శి వీరాంజి, బీసీ సెల్ అధ్యక్షుడు చిన్న వీరప్ప, మండల సెక్రటరీ బైచిగేరి ఉరుకుంద, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి నాగప్ప, పెద్ద రామన్న, నాగరాజు, ఎర్రి స్వామి, వెంకటేష్‌తో పాటు రజక సంఘం నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## 11 సీట్లకే పరిమితమైన వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదు

ఆదోని, ఫిబ్రవరి 1 (అనంత ప్రభ)
అంబటి రాంబాబు వ్యాఖ్యలకు గుణపాఠం తప్పదు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత, అసభ్య వ్యాఖ్యలు చేసిన వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, ఆదోని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు ఆదోని పట్టణంలోని 3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం, అంబటి రాంబాబు ఫోటోలను ఆదోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, యువ నాయకులు మారుతి నాయుడు మాట్లాడుతూ

ప్రజల చేత ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై



బూతులు మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తీవ్రంగా ఖండించారు. రాజకీయ విమర్శలకు, వ్యక్తిగత దూషణలకు మధ్య తేడా తెలియని వైసీపీ నేతల ప్రవర్తన వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.

ప్రస్తుతం వైసీపీ పార్టీ కేవలం 11 అసెంబ్లీ సీట్లకే పరిమితమైనప్పటికీ, వారి ఆలోచనల్లో కానీ, మాటల్లో కానీ ఎలాంటి మార్పు రాలేదని విమర్శించారు. ఇదే రీతిలో బూతుల రాజకీయాలు కొనసాగితే రాబోయే రోజుల్లో వైసీపీ పార్టీ పూర్తిగా భూస్థాపితమై ప్రజల నుంచి సంపూర్ణ తిరస్కరణకు గురవడం ఖాయమని హెచ్చరించారు. అంబటి రాంబాబు పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆయనను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కి స్పష్టమైన హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప, మండల అధ్యక్షుడు శివప్ప, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, రంగస్వామి నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు బసవరాజు, రంగన్న, అంజనమ్మ, మధుర, వీరేష్, 1వ వార్డు వెంకటేష్, జయరాం, లక్ష్మీనారాయణ, రంగన్న, విరుపాక్షి, సోము, వీరారెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, బూత్, యూనిట్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు







## సమ్మర్‌లో మీ ఇల్లు ఇలా క్లీన్ చేస్తే అలర్జీలు దూరం..

ఇల్లు క్లీన్ చేయాలని అనుకుంటారు. కానీ, అనుకున్న విధంగా చాలా మంది క్లీన్ చేయలేరు. కిటికీలు, తలుపులు ఇలాంటివాటిని వదిలేస్తారు. అక్కడ దుమ్ము లేదని వదిలేస్తారు. కానీ, ఇది వదిలేసేంత ఈజీ కాదు. అక్కడ దుమ్ము పేరుకుపోయి ఇంటిని మురికిగా మారుస్తాయి. ఇంట్లో దుమ్ము, ధూళి పేరుకుపోవడం వల్ల ధూళి పురుగులు ఆ ప్రాంతంలో స్థిరపడతాయి. ఇవన్నీ కూడా దుప్పట్లు, దిండ్లు, సోఫా, ఇలా వాడే వస్తువుల్లోకి చేరతాయి. దీంతో అలర్జీలు వస్తాయి. కంటికి కూడా కనిపించని ఇలాంటి చిన్న పురుగులు ఉబ్బసం, అలర్జీలకు కారణమవుతాయి.

**ఎండాకాలంలో ఎక్కువగా..**

మిగతా రోజులతో పోల్చితే ఎండాకాలంలో ఎక్కువగా దుమ్ము ఉంటుంది. ఈ సమయంలో ఇంట్లో దుమ్ము పేరుకుపోతుంది. కాబట్టి, ఈ సమయంలో రెగ్యులర్‌గా క్లీన్ చేయడం మంచిది.

**ఇలా కాకుండా ఉండేందుకు..**

మీరు కిటికీలు, తలుపులని రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. కర్టెన్స్ కూడా క్లీన్ చేయడం మంచిది.

చాలా మంది కార్పెట్స్ వాడతారు. దీనిపై చాలా వరకూ దుమ్ము ఉంటుంది. ఇవి అటు నుంచి బెడ్స్ దాకా చేరతాయి. కాబట్టి, వీటిని కూడా మీరు రెగ్యులర్‌గా క్లీన్ చేయాలి.

**పెంపుడు జంతువులు ఉంటే..**

ఇంట్లో పెంపుడు జంతువులు పిల్లులు, కుక్కల, ఇలా కొన్ని జంతువులు ఉంటే వాటి బొచ్చులో చాలా రకాల సూక్ష్మ క్రిములు ఉంటాయని గుర్తుపెట్టుకోండి. అందుకోసం వాటిని ఎప్పటికప్పుడు స్నానం చేయించడం, వాటి బొచ్చుని కట్ చేయడం చేస్తుండాలి.

ఇన్ని చేసినా కొన్నిసార్లు దుమ్ము, సూక్ష్మ క్రిములు పూర్తిగా పోవు. ఎప్పటికప్పుడు క్లీన్ చేయడమే వీటిని దూరం చేయడానికి ముఖ్య మార్గం.

అదే విధంగా, చాలా మంది పరుపులు వాడతారు. వీటిని ఎలా మెంటెయిన్ చేయాలో తెలియదు. వాటి కోసం వాక్యూమింగ్, బెడ్‌షీట్స్ రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. దీని వల్ల అలెర్జీ కారకాలని దూరం చేయొచ్చు. వీటిని మీరు మీకు ఫ్రీగా ఉన్న రోజు చేయొచ్చు. అయితే, చాలా మంది దీనిని ఆదివారం రోజున పెట్టుకుంటారు. దీంతో ఆ



AP 4PG 2 - 2- 2026 MONDAYqxp_Layout 1 02-02-2026 06:52 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?




కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే ఆషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

# సినిమా

## చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ-ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉ-ంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటీకి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉ-ంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com